ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందాలు

	వసతి పిండి ద్వారా	పోస్టు ద్వారా	ఏజంటు ద్వారా
ఒక నెలకు	5-00	5-66	6-40
మూడు నెలలకు	14-25	16-50	19-00
అర సంవత్సరానికి	28-50	33-75	38-00
సంవత్సరానికి	56-12	67-00	75-50

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

క్యాబినెట్ 249 సెం.మీ. వరకు సెం.మీ.		రు. 4-00
కంట్రాక్టు 250 సెం.మీ 12 నెలలకు		3-00
కంపెనీ, బెండరు, కోర్టునోటీసులు		„ 5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ		రు. 4-00
ప్యానల్స్: క్యాబినెట్		రు. 20/-
కంట్రాక్టు 120 ప్యానల్స్ - 12 నెలలు		రు. 25/-
(సర్చార్జి 10% అదనం)		

వివరాలకు:- అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

సంపుటి 12 : సంచిక 62 * సికింద్రాబాద్ 3—12—1971 శుక్రవారం * 6 పేజీలు : 16 పైసలు

అగర్తలా పైపాకిస్తాన్ గోళాల వర్షం, విమానదాడులు

సరిహద్దు దాటివెళ్లి శత్రువును పట్టుబెట్టాలని స్థానిక సేనాధిపతికి ఢిల్లీ నుండి ఆదేశం

తూర్పు రంగంలో అనేక ప్రాంతాలపై పథకం ప్రకారం సాగుతున్న కాల్పుల ప్రతిఘటనకు ఉన్నత స్థాయిలో నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 [పి టి ఐ]

త్రిపుర రాజధానీ నగరమైన అగర్తలాపై పాకిస్తాన్ నిన్న రాత్రి 8 గంటల నుండి నిర్విరామంగా ఫిరంగిగోళాలు కురిపించడం, నేటి మధ్యాహ్నం 12 గంటలకు మూడు జాబర్‌జెట్ విమానాలను వంపి దాడులు జరిపించడంతో శత్రుఫిరంగులను ధ్వంసం చేయడానికి సరిహద్దులుదాటి వెళ్లవలసినదిగా అగర్తలాలోని భారత సైనికాధికారిని మన ప్రభుత్వం ఆదేశించినది.

అయితే భారతసేనలు ఆ ఆదేశాన్ని సీరియస్‌గా పరిశీలించి చర్యతీసుకున్నదీ లేనిదీ రాత్రివరకు సమాచారం అందలేదు.

రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ సాయుధబలాల ప్రధానాధికారి జనరల్ మానెక్‌షాతోను రక్షణశాఖ కార్యదర్శి శ్రీ కె బి లాల్‌తోను సంప్రదింపులు జరిపినమీదట ఈ ఉత్తర్వులు జారీచేశారు

అగర్తలా నుండి నేటి సాయంకాలం 5 గంటలకు అందిన సమాచారంప్రకారం పాకిస్తాన్ నిన్నటి నుండి నిర్విరామంగా కురిపిస్తున్న ఫిరంగిగోళాలవర్షంలో ఒకరు గురు పౌరులు మరణించినట్టు 46 మంది గాయపడినట్టు తెలిసినది

విమానాశ్రయానికి మాత్రం ఎటువంటి నష్టం సంభవించలేదు

గతదిన మూడురోజులలో పాక్‌ఫిరంగులు అగర్తలాపై దాడి జరపడం ఇది రెండవసారి నవంబర్ 30వ తేదీన అగర్తలా నైరుతిప్రాంతంపై వారు ఇలాగే ఫిరంగిగోళాలు కురిపించారు

గడచిన 24 గంటలుగా పెద్దయెత్తున సాగుతున్న ఈ దాడులలో బాలామందికి నష్టం సంభవించినది

నేటి మధ్యాహ్నం విమానదాడి జరగడంతో పరిస్థితి విషమించినది. ఈ దాడిలో మూడు జాబర్‌జెట్ విమానాలు పాల్గొన్నాయి ఇవి స్థావరంను ఢీ ఎగిరి వచ్చి ఆ విమానాలు వచ్చాయి. దాడికి పూనుకోగానే విమాన విధ్వంసక శతఘ్నులు పనిచేయడాన్ని ప్రారంభించాయి ఫలితంగా ఒక విమానానికి బాగా దెబ్బ తగిలింది అది కూలిపోతున్నట్టనిపించి పాకిస్తాన్ వైపు తిరిగి వెళ్ళిపోయింది. తక్కిన రెండు విమానాలూ తప్పించుకుపోయాయి

ఊరు రంగంలో పాకిస్తాన్ ఓకవైపక వకారం దాడులు సాగిస్తున్నది సెపాహీజాలా పాకిస్థాన్, ఉత్తరబార్ ప్రాంతాలలోని గ్రామాలపై ఈదిరంగా ఫిరంగి గోళాలు కురిపిస్తున్నారు.

ఈరోజు సాయంకాలానికి కాల్పులు ఇంకా నిలిచిపోలేదు. మన సరిహద్దు రక్షణ దళాలు ఎదురు కాల్పులు జరుపుతున్నాయి గాయపడిన వారిని తీరిద్‌గంజ్ ఆస్పత్రి తరలించారని విలాంగ్ నుండి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

మేఘాలయలోని భారతీయ ప్రాంతంలో కుకటాపూర్ గ్రామంపై కూడా పాకిస్తాన్ ఫిరంగులు గడచిన వారంరోజులలో పలుసార్లు అగ్నిగోళాలు కురిపించాయి

పశ్చిమబెంగాల్‌లో బాలూర్‌ఘాట్‌పై పాక్‌ఫిరంగులు నవంబర్ 30నాడుగోళాలు కురిపించి ఆరుగురు పౌరులు మరణానికి కారణమైనాయి

ఆదిరోజున ఉత్తర, వాయువ్య బాలూర్‌ఘాట్ ప్రాంతంలో పాకిస్తానీ సైనికులు మన సైన్యంపై తేలికరకం ఆయుధాలతో కాల్పులు జరిపారు

పశ్చిమ రంగంలో పాకిస్తానీ గస్తీ సైనికులు నలుగురు ఛోరోజ్‌పూర్‌పు ఉత్తరాన నిన్న సరిహద్దులను అతిక్రమించి 150 గజాలు దూరంవరకు మన భూభాగంలోకి చొచ్చుకుని వచ్చాయి. మన గస్తీ దళాల కాల్పులుజరపగా ఒకరు గాయపడ్డారు.

అగర్తలాపట్టణంలో కర్ఫ్యూవిధింపు

అగర్తలాపై నిన్నటి దాడి ప్రారంభమైన తర్వాత త్రిపుర ప్రభుత్వం నగరంలో కర్ఫ్యూ విధించినది పాకిస్తానీ ఫిరంగి గోళాలు కు ఎబిన్ అభయనగర్, ఇంద్ర నగర్ సబ్‌స్టేషన్ పోలీస్ ట్రైనింగ్

(మిగతా 6వ పేజీలో)

న్యూఢిల్లీలోని అణుపరిశోధనశాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇటీవల ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

రాజభరణాల రద్దు బిల్లుకు లోక్‌సభలో అత్యధిక మెజారిటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (యు ఎన్ ఐ, పి టి.ఐ)

మాజీసంస్థానాధీశుల భరణాలు, ప్రత్యేక హక్కులకు స్వస్తి చెబుతున్న రాజ్యాంగం 26వ సవరణ బిల్లును లోక్‌సభ అత్యధిక మెజారిటితో నేడు ఆమోదించినది. బిల్లుకు అనుకూలంగా 381 వోట్లు లభించగా, వ్యతిరేకంగా ఆరువోట్లు మాత్రమే పడ్డాయి

మాజీ సంస్థానాధీశులు 1950 సంవత్సరం నుండి అనుభవిస్తూన్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చెయ్యడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును సభ నాలుగున్నర గంటలలో పరిశీలన పూర్తి చేసి ఆమోదము చేసినది

ఈ శాసనం పరిత్యాగమైనదనీ, సమతా సమాజస్థాపనకన్నవిలో మరొక ముందడుగు అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ బిల్లును చర్చకు ప్రతిపాదిస్తూ అభివర్ణించారు

రాజభరణాలరద్దుపై లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలలో ప్రజలు ముక్తకంఠంతో మద్దతు తెలిపారని చర్చలో పాల్గొన్న సభ్యులు దాదాపు ప్రతిపక్షాలు పేర్కొన్నారు తక్కువ భరణాలు పొందుతున్న వారికి ఎంతో కొంత డబ్బుముట్టజెప్పాలని కొందరు సభ్యులు సూచించారు

స్వతంత్రపార్టీ సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. బిల్లుపై సుప్రీంకోర్టు అభిప్రాయం సేకరించాలన్న ప్రతిపాదనతో ఆ పార్టీ సభ్యులు శ్రీ వి కె దేవ్, శ్రీ పిలూమోడి ప్రవేశపెట్టిన సవరణబిల్లును సభవారు త్రోసివుచ్చారు

బిల్లుపై వోటింగ్ జరిగినవుడు జనసంఘ్ సభ్యులు సభకు హాజరు కాలేదు, బిల్లును కొని వచ్చిన పద్దతిని ఆ పార్టీ ప్రతినిధి శ్రీ ఉగన్నాథరావు జోషీఅంతకు ముందు విమర్శించారు

ఇంతకు ముందు వ్యతిరేకించిన ప్రతిపక్ష కాంగ్రెస్ నేడు బిల్లును బలపరచినది.

బిల్లుపై చర్చకు న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్ గోఖలే సమాధానం చెబుతూ తక్కువ భరణం లభిస్తున్న మాజీ సంస్థానాధీశులకు ఎంతో కొంత డబ్బు చెల్లించనున్నట్టు తెలిపారు ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందనీ, వివిధ అంశాలను పరిశీలించిన మీదట నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని అన్నారు.

రాజభరణాన్ని వదలుకోవడానికి స్వచ్ఛందంగా అంగీకరించిన వివిధ యాత్రలు, పౌర విమానయానశాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ఉత్తరాలలో జోక్యంచేసుకుని మాట్లాడుతూ ప్రజల పిలుపును సహృదయంతో అంగీకరించాలని సాటి మాజీ సంస్థానాధీశులకు విజ్ఞప్తి చేశారు.

మాజీ సంస్థానాధీశుల మండలి అధ్యక్షుడు శ్రీ పటేసింగ్‌రావు గెక్వాడ్ డాక్టర్ కరణ్‌సింగ్ తర్వాత పవనంగిస్తూ, న్యాయానికి వలబడించిన మౌలిక సూత్రాన్ని విస్మరించారని విచారం ప్రకటించారు.

నిర్దిష్ట లేదీనుండి మాజీ సంస్థానాధీశుల గుర్తింపు రద్దుకు, భరణాలరద్దుకు సంబంధించి కొత్తబిల్లును బిల్లులో పొందుపరిచలేదు

రాజభరణాలు, ప్రత్యేక హక్కుల రద్దుకు గత సంవత్సరం ప్రభుత్వంతెచ్చిన బిలును లోక్‌సభ ఆమోదించింది కాని రాజ్యసభలో కొట్టివేతతో వీగిపోయినది మాజీ సంస్థానాధీశుల గుర్తింపును ఉపసంహరించి వెంటనే రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వును సుప్రీంకోర్టు కొట్టివేసినది

'భద్రతామండలి సమావేశమయ్యే సూచన లేదు'

సమితి పరిశీలకుల అభిప్రాయం

ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 2(ఎ పి) భారత-తూర్పుబెంగాల్ సరిహద్దులలో సమితి పరిశీలకులను నియమించాలనే పాకిస్తాన్ అభ్యర్థనపై చర్చకు భద్రతామండలి సమావేశమయే అవకాశం కనిపించడం లేదని ఐక్యరాజ్యసమితి వర్గాలవారు చెప్పారు.

పరిశీలకుల నియామకానికి విజ్ఞప్తిచేసినా యాహ్యాఖాన్ వ్రాసినలేఖను ఎట్టనిపొద్దు లేకుండా భద్రతామండలి అధ్యక్షునికి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంత్ అందజేసినట్టు తెలుస్తున్నది

పశ్చిమ జర్మనీనుండి 55 కోట్ల రుణం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (పి టి.ఐ)

భారతదేశానికి 1971-72 సంవత్సరంలో 55 కోట్ల 25 లక్షల రూపాయల మేర సహాయం అందజేయడానికి పశ్చిమ జర్మనీతో ఒప్పందంపై నేడిక్కడ సంతకాలు జరిగాయి

జీవితావసర వస్తువుల ధరల తగ్గింపునకై కంట్రోళ్ళకు యోచన

త్వరలో ప్రతిపాదనలు సమర్పించనున్నట్టు రాజ్యసభలో మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (పి టి.ఐ యు ఎన్.ఐ)

ధరలతగ్గింపునకై జీవితావసర వస్తువులలో ఇనుము కొన్నిటిపైనైనా కంట్రోళ్లు విధించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ప్రజాపనికాలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు.

జీవితావసర వస్తువులలో కొన్నిటిధరలు తగ్గించడంద్వారా ద్రవ్యోల్బణ ధోరణులను నిరోధించే మార్గాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ నాలుగవ ప్రణాళికాప్రణాళికపై వారం లేక పదిరోజులలో పార్లమెంటుకు సమర్పించే మధ్యాంతర సమీక్షలో ఆ ప్రతిపాదనలు ఉంటాయనీ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు

ఒత్తిడికి, ఆజ్ఞలకు లొంగడం కల్ల

అగ్రరాజ్యాలుగా చలామణి అవుతున్న దేశాలకు ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (పి టి. ఐ)

అగ్రరాజ్యాలుగా చలామణి అవుతున్న రాజ్యాలు తమ జాత్యహంకారంతో భారతదేశాన్ని ఆజ్ఞాపించే రోజులుగతించాయనీ ఏదేశమైన మూడు నాలుగువేలమైళ్ళ దూరంనుండి భారతీయులను అదే ఎంచడానికి వీలులేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు హెచ్చరించారు.

మనదేశం ఎవరి మీదా దుర్భాషణ తరువలేదు; ఎవరు మనల్ని దుర్భాషణ చారులన్నా చింతలేదు-అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ బ్రిటిష్ పత్రికల వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ అన్నారు.

తత్తిడితెచ్చి మమ్మల్ని మా జాతీయ ప్రయోజనాలను విస్మరించేటట్టు చేయగలమని ఎవ్వరు భావించినా అది కేవలం భ్రమేకాగలదు అని ప్రధాని అన్నారు.

శ్రీమతి గాంధీ నేడిక్కడ తమ గృహములో ఢిల్లీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ మూడు నాలుగువేల మైళ్ళ దూరంలో ఉన్న దేశం తత్ఫలాలు కారిచేస్తూ తమశ్వేత జాత్యహంకార విధానాన్ని కొనసాగించే కాలం గతించింది భారతదేశం ఇప్పుడు గులాములదేశం కాదని హెచ్చరించారు.

మా దేశ ప్రయోజనాలననుసరించి వ్యవహరిస్తాం కాని ఈనామమాత్రపు అగ్రరాజ్యాల పలుకులననుసరించి కాదని, వారేమైనా సహకరిస్తూ, సహాయం చేస్తూ మేము వారి స్నేహాన్ని కోరుతాం కాని దేశసార్వభౌమాధికారాన్ని, విదేశీక నమ్మకతను మాత్రం వదులుకోబోవని ఆమె అన్నారు.

1965లో చేసినట్టుగా ఈసారికూడా బిటన్ మనదేశాన్ని దుర్భాషణదారుగా వర్ణించే సూచనలు కనపడుతున్నాయి

భారతప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలపట్ల పాత అనుభవాల దృష్ట్యా బిటన్ప తికలమాత్రం గత రెండువారాల నుండి భారత విదేశాన్ని చెడ్డగా చూస్తున్నాయి.

బ్రిటిష్ కన్సర్వేటివ్‌పార్టీ వాయకత్వానికి సన్నిహితంగాఉన్న ఢిల్లీలోగల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న పార్లమెంటులో చేసిన ప్రసంగాన్ని విమర్శిస్తూ అవి యద్దోన్మాద వైఖరి పెరిగి

(మిగతా 2వ పేజీ

మాజీ స్పీకర్ రొక్కంలక్ష్మీ నరసింహాందోర స్మృతికి విధానసభ శ్రద్ధాంజలి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 2

పూర్వపు ఆంధ్ర రాష్ట్ర విధానసభ స్పీకర్ శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొర మృతిపట్ల సంతాప ప్రకటన అనంతరం రాష్ట్ర విధానసభ నేడు మరే యితర కార్యక్రమం నిర్వహించకుండా వాయిదా పడ్డది.

శ్రీకాకుళంలో గత మంగళవారంనాడు మృతి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహందొరకు నేడు విధానసభలో ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే శ్రద్ధాంజలి ఘటించారు

సభానాయకుడైన ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు తరపున ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావు సంతాపతీర్మానాన్ని ప్రతిపాదించారు శ్రీ లక్ష్మీనరసింహం

(మిగతా 4వ పేజీలో

ఆర్థిక సహాయం ఆపివేస్తామని అమెరికా బెదరించలేదు'

రాజ్యసభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (యు ఎస్ ఐ పి టి ఐ)

"భారతదేశానికి ఆర్థిక సహాయం ఆపివేస్తామని అమెరికా ఎప్పుడూ బెదరించలేదు"అని ఆర్థికమంత్రి చవాన్ నేడు రాజ్యసభలో పకటించారు

కేంద్రమంత్రి సభ్యులు ప్రతిపాదించిన సవరణలన్నింటికీ తిరస్కారం అయినవి. కాల్పుల విరమణ తీర్మానం కూడా పడినవి యూనియన్ కేబినెట్ సభ్యులు ఉపయదేశాల ప్రతినిధులు సభ్యులు బాబ్జీ ఒప్పించడం సంతకాలు చేసారు.

సమాయం ఆపివేసే ఉద్దేశం లేదని కిసిన్‌జర్ తెలిపినట్టు ఇలా దానిపై శ్రీ గోరే ప్రశ్నలు లేవనెత్తగా శ్రీ చవాన్ సమాధానమిచ్చారు

శ్రీయుతులు ఎస్ జి గోరే (ఎస్ పి) ఎస్. కె మెహతా (సం), మురహరి (ఎస్ పి) సిరి జస్టిస్ (జన), ఎల్ బాసు (ఫార్వర్డ్ బ్లాక్) అభిప్రాయాన్ని ప్రస్తావించారు

పనదేశానికి అమెరికా ఆయుధసరఫరా నిలిపివేస్తున్నట్టు ఆర్థికసహాయం కోతకు యోచిస్తున్నట్టు వచ్చిన వార్తలనుకూడా సభ్యులు ప్రస్తావించారు. ఆర్థికసహాయం ఆపివేసినా లేక నిలిపివేసినా దానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఏమేర్పాటుచేసుంచనని నిక్సన్ తమ లేఖలో అవిషయం నూరిచారా అనీ సభ్యులు ప్రశ్నించారు

ఆయుధ సరఫరాకు ఆర్థికసహాయానికి తేడా ఉన్నది ఆర్థికసహాయం ఆపివేసే పరిస్థితి రానంతకాలం దీనిగురించి ఆలోచించే అవసరమేమీ లేదు ప్రస్తుతం అది తాత్కాలికమైనదేనని శ్రీచవాన్ చెప్పారు

ఉత్తర ప్రత్యుత్తరాలగురించి బహిరంగ

(మిగతా 2వ పేజీలో)

లోక్‌సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (పి టి. ఐ)

అగర్తలాపై పాకిస్తాన్ విమాన దాడులగురించి నేడు లోక్‌సభలో ఆందోళన వ్యక్తమైనది.

స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ పి కె దేవ్ ఈ విషయాన్ని ప్రస్తావించి దీనిపై ప్రభుత్వం ప్రకటన చెయ్యాలని కోరారు అట్టి ప్రకటనను ప్రభుత్వానికి చేరవేస్తానని స్పీకర్ శ్రీ బిజ్లాస్ పాటిల్ అన్నారు

15కోట్ల రూపాయల ఉన్నిపస్త్రాలు రష్యాకు ఎగుమతికి ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 (పి టి ఐ)

1971వ సంవత్సరంలో పదిహేనుకోట్ల రూపాయల విలువగల వస్త్రాలను భారతదేశం సోవియట్ యూనియన్‌కి సరఫరా చేసేటట్టు ఉభయదేశాల ప్రతినిధులు నేడిక్కడ ఒప్పందంపై సంతకాలు చేసారు.

నేడే ప్రారంభం

ఉదయం 9-31

గ్వాలియర్ స్టోర్స్

(ఎయిర్‌కండిషన్డ్ రిటేల్ షో రూమ్)

గ్వాలియర్
సూటింగులు అండ్ షర్టింగ్

చిక్కడ్‌పల్లి-గాంధీ మెడికల్ కాలేజి ఎదుట,
హైదరాబాద్.

అభిమానులు, మిత్రులు ప్రారంభోత్సవానికి విచ్చేయ గోరుచున్నాము.

ఉ: 9-00 నుండి 6-00 గంటలు.

(ఆం.ప్ర.)

ADMISSION-NOTICE-FOR

GOVT. OF INDIA & A.P. STATE
RECOGNISED DIPLOMAS & DEGREES:
BOYS & GIRLS: EMPLOYED & UNEMPLOYED
BY POST & PERSON

Admissions are going on for limited seats and will remain upto December 8, 1971 (if seats are available) for the following courses:—

a) GRADUATESHIP (B.E.):— AMIE (I) Studentship, Sec. "A" & "B" in Civil, Mech., Electrical, Chemical & Mining.
b) GRADUATESHIP (B.E.):— Telecommunication (AMITE), Sec. "A" & "B" (The students of this College can appear in Sec. 'A' & College is having its own Laboratory for practicals).
c) GRADUATESHIP (B.E.):— Aeronautical Engg. Part I, II, III.
d) GRADUATESHIP (B.E.):— Electronics & Radio (IERE-UK), Production Engg., Marine Engg. & Naval Architect (UK).
e) GRADUATESHIP (B.E.):— I.I.M. Metallurgy & Metal Engg. (All above courses are recognized by the Govt. of India & A.P. & UPSC as Equ. to B.E. Degree).
f) GRADUATESHIP:— Automobile Engg. (AMIAE), Studentship, Sec. "A" & "B" (This college is the only approved Exam. Centre).
g) A.M.I.M.I. (India) DIPLOMA STANDARD IN AUTOMOBILE ENGINEERING (Best Course for failed SSC).
h) STATE BOARD OF TECHNICAL EDU. A.P. DIPLOMAS:—L.C.E. L.M.E. & L.E.E. (Ist and Final Year).
i) CITY & GUILDS (London):— Elect./Diploma (LEE) & Radio & T.V.
j) GOVT. OF INDIA:— Radio Officers Course (Failed S.S.C. students can also apply for admission).
k) DIPLOMA COURSE IN REFRIGERATION.
l) DIPLOMA COURSE IN AIR-CONDITIONING:—
Matric failed students can also apply.
ADMISSION QUALIFICATION:— SSC or HSC or PUC or Diploma Holders with any subjects.

FACILITIES OFFERED:—
Regular/Morning/Evening classes for Unemployed, Employed & Shiftwise students, Workshop Training Library Limited Scholarship for Scheduled Caste, Sports & Girls. College is having its own Laboratory for practicals.

DETAILED PROSPECTUS: Rs. 2-00 OR Rs. 3-00 by M.O.
Office Hours: 8 A.M. to 2 P.M. and 4 P.M. to 8 P.M.

THE COLLEGE OF ENGINEERS

CHIKKADPALLY, HYDERABAD-20.

WIPEN CHANDER
AMICE (USA), MIMI (I)
Officer Incharge

P. N. SOMAN,
B.Sc., B.E.M.I.E. (I),
Principal.

పంచాంగం

శుక్రవారం, డిసెంబర్ 3

స్వస్తిశ్రీ చాంద్రమాన విరోధికృత్ నామ సంవత్సర మార్గశిర కృష్ణ పాడ్యమి ఉదయం గం. 10-38 నిముల వరకు తదుపరి విదియ మృగశిర రాత్రి గం 11-55 నిముల వరకు తర్వాత ఆర్ద్రా నక్షత్రం, ఉదయం గం. 6-32 నిముల నుండి గం.8-01 నిముల వరకు

దినసుంతియూ సర్వసాధారణముగా శుభము

ఉదయము కొత్త వ్యాపారముం ప్రారంభమునకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ, క్రీడారంగ సంబంధ విషయములకూ, గృహ కనతియందు మార్పులకూ బంధు మిత్రుల నుండి సహాయం పొందుటకూ శుభము

సాయంత్రం సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకూ సంగీత నాటక తత్సంబంధిత రంగ సంబంధ విషయములకూ గృహవసతి యందు మార్పులకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ బహిరంగ సభలకూ శుభము

వ్యాపార రంగం.- నెంది బంగారములు, స్టాకులు, షేర్లధర హెచ్చును మూడు నెలలు మూసెగిలబడు, వ్రతి ఉనవసార యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

శుక్రవారం, 3 డిసెంబర్ 1971

ఆపన్న సమయంలో అల్ప ప్రలోభాలు

అధికారం కాంగ్రెస్‌ది.- నిన్నటివరకూ ఆ పార్టీని [ఇందిరాకాంగ్రెస్] వ్యతిరేకించి, పాలసీలను అడుగడుగునా విమర్శిస్తూ, వేరే పార్టీలలో కాలక్షేపంచేసిన కొందరు పూజ్య రాజకీయ వ్యవహర్తలు కాంగ్రెస్‌పార్టీ గొప్పతనాన్ని ఘనతాత్‌గా తెలుసుకున్నవారై, అందులో చేరి దేశసేవచెయ్యాలని తహతహలాడుతున్నారు:- సభ్యత్వం కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు:- అలాంటి మాన్యులు రకరకాలు:- తమ రాజకీయ జీవితాన్ని కాంగ్రెస్‌లోనే ప్రారంభించి, అందులోనే పెరిగి పెద్దవారై, కష్టాలూ, సుఖాలూ, జైళ్లూ, లాఠీలూ, అధికార పదవులూ, అన్నీ అనుభవించి, "ఇందిర-సిండికేటు" తగాయిదాలో సిండికేటునే నమ్ముకున్నవాళ్లున్నారు:- రాజకీయాలతో స్నేహం మినహా ఇతర సంబంధాలు లేకుండా తమ వృత్తి వ్యాపారాలు చూసుకుంటూ, ఒక దశవచ్చాక అమాంతం మహాసంపన్నులై కూర్చుని, ధనబలానికి రాజకీయ ప్రాబల్యాన్ని చేర్చితే తమ పెత్తందారీతనం యింకా తేజస్వంతమవుతుందనే సత్యాన్ని గ్రహించి, కొత్తగా రాజకీయ చక్రాంకితాలు వేసుకున్నవారున్నారు:- యీ మధ్యనే వెలిసిన రాజకీయ పార్టీలలో చేరి, వాటిలో ఎంతకాలం ఉన్నా,- ఎన్నికలలో విజయం, రాజకీయ ప్రాపకంవంటివి కేవలం స్వప్నాలుగా మిగిలిపోతాయనే జ్ఞానోదయం కలిగినవారున్నారు:- వైవిధ్యాన్ని పూర్తిగా విశదీకరించడం సాధ్యమూకాదు, అవసరమూ లేదు

మన రాష్ట్రంలో చాలామంది అధికార కాంగ్రెస్‌పార్టీలో చేరాలని యత్నిస్తున్నారు:- కొందరికృషి ఫలించింది:- మరికొందరి మహజర్లు పరిశీలనలో ఉన్నాయి.

కాంగ్రెస్‌లో సామూహికంగా విలీనమైన మాజీ ప్రజాసమితి వృత్తాంతం ప్రత్యేకమైనది.- ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారే స్వయంగా సమితినాయకులతో సంప్రదింపులు జరిపి, పరిష్కారం కుదిర్చారు:- రాష్ట్రప్రభుత్వ నాయకత్వంలోనే మార్పులు తెచ్చారు ప్రధాని:- అంచేత "ప్రజాసమితి-కాంగ్రెస్" విలీనానికీ, వ్యక్తిగతంగా కాంగ్రెస్‌లో చేరిన, చేరబోతున్న, చేరడానికి తంటాలుపడుతున్న వ్యవహర్తల ఉదంతాలకూ, సామ్యం ఎక్కడా లేదు

ఐతే, యింత వైవిధ్యంలోనూ, అంతర్వాహినిగా ఒక ఏకత్వం ఉంది.- రాష్ట్రకాంగ్రెస్ "అడ్-హాక్ కమిటీ" ఏర్పాటు కోసం అందరూ ఊపిరిబిగబట్టి ఎదురుచూస్తున్నారు:- తమకునచ్చిన రూపంలో కమిటీని మలచడానికి పెత్తందార్లందరూ తెరవెనుకనుండి దారాలు లాగుతున్నారు:- అవతల సమయం మించిపోతున్నది:- కొండంత కార్యభారం నిరీక్షిస్తున్నది:- కమిటీ ఏర్పడితేగాని రాష్ట్రంలో రాజకీయ రథం ముందుకు సాగదు.

అదేమి విచిత్రమోగాని, కమిటీ నియామకంలో ఎడతెగని కాలయాపన జరుగుతున్నది:- నిర్ణయాలన్నీ పూర్తియాయనీ, ఢిల్లీ నుండి ప్రకటన జారీచేయడమే తరువాయి అనీ, జాబితా సిద్ధంగా ఉందనీ యిప్పటికి ముచ్చటగా మూడుసార్లన్నారు:- బాధ్యతాయుతులైన మాన్యులు యిప్పటికి మూడుసార్లు జాబితాలో పేర్లు అనధికారికంగా వినివిచారు.

ఏర్పడిందనుకున్న కమిటీ ఏర్పడలేదు;- ఆలస్యం ఎందుకు జరుగుతున్నదో ఎవరికీ తెలియదు;- "ఏక్షణంలోనైనా పేర్లు ప్రకటిస్తారు" —"రెండు మూడు రోజులలో విధిగా చెప్పేస్తారు."- అంటూ హామీలిస్తూనే ఉన్నారు;- వారాలు, నెలలు, గడిచిపోతూనే ఉన్నాయి.

ఢిల్లీనుండి నిన్న తిరిగివచ్చిన ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావుగారు వెంటనే పత్రికా విలేకరులతో మాటాడుతూ,- "కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యగారు అడ్-హాక్ కమిటీ జాబితా రెండు మూడు రోజుల్లో విడుదల చేస్తారు;- ప్రధానితో సంప్రదించి జాబితాకు తుదిమెరుగులిస్తున్నారు;- రెండుమూడు రోజుల్లో జాబితా వచ్చేస్తుంది"- అన్నారు.

"రెండుమూడు రోజులు" మాటలు యింతవరకూ రెండు మూడుసార్లు వినబడినా, యీసారి ఖచ్చితంగా జాబితా వెలువడితీరాలి:- డిసెంబరు 15వ తేదీ శరవేగంతో సమీపిస్తున్నది:- అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ టికెట్ల మంజూరీ విషయంలో కొండంత పని ఎదురుచూస్తున్నది:- ఇంక వ్యవధిలేదు కనుక, అడ్-హాక్ కమిటీతోపాటు ఎన్నికలకమిటీ సభ్యుల పేర్లుకూడా ప్రకటిస్తారనుకోవాలి.

అఖిలభారత కాంగ్రెస్ సంస్థకు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యగారు:- ఐతే, పార్టీకీ, ప్రభుత్వానికీ, మొత్తం దేశానికీ, నాయకత్వం వహిస్తున్నది ప్రధాని శ్రీమతి గాంధీగారు:- ఒక రాష్ట్రంలో పార్టీ "అడ్-హాక్ కమిటీ" ఏర్పాటు వ్యవహారంకూడా శ్రీమతి గాంధీగారు పరిశీలించి, తుదినిర్ణయాలు తీసుకోవాలి:- ఆమోదముద్ర వెయ్యాలి.

ఇదొక దృశ్యం.

అవతల ఇంకొక దృశ్యాన్ని పరికించాలి.

మన దేశంమీద పాకిస్తాన్ దాడిచేసే దుర్నిమిత్తాలు బహుళంగా కానవస్తున్నాయి:- శ్రీమతి గాంధీగారు అటుచూస్తే, ప్రపంచ రాజ్యాలతో వ్యవహరించి, రాజ్యతంత్రాన్ని నడపాలి.

ఢిల్లీలో నిన్న కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రధాని ప్రసంగిస్తూ, అటు మోతుబరి రాజ్యాలను హెచ్చరించారు:- బ్రిటిష్ పరిపాలకుల ధోరణిని చీల్చిచెండాడుతూ, "తస్మాత్ జాగ్రత" అన్నారు:- "కాలం మారింది:- భారతదేశమే పాకిస్తాన్‌మీద దురాక్రమణ చేసిందని అభాండం వెయ్యడానికి ఎవరు కుట్ర పన్నుతున్నా మేము భయపడే రోజులు గతించాయి:- అలాంటి అభియోగాలతో సరదా తీర్చుకోవాలంటే మీ యిష్టం:- కాని, మూడునాలుగు వేల మైళ్ల దూరంలో ఉన్న దేశంవాళ్లు, తెల్లచర్మం దురహంకారంతో మిడిసిపడేవాళ్లు,- మమ్మల్ని కాసించడానికి ప్రయత్నించడంవ్యర్థం:- నవీన భారతదేశం ఆవిర్భవించిందని అగ్రరాజ్యాలనబడేవాళ్లు తెలుసుకుని ఒళ్లు దగ్గిర పెట్టుకోవాలి:- మా ప్రయోజనాలను రక్షించుకునే రీతిలో మేము స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటాము గాని, మీ అభిమతం ప్రకారం కాదు.- భారతదేశం దురాక్రమణ జరిపిందని ఎవరన్నప్పటికీ ఖాతరు చెయ్యవలసిన అగత్యం మాకు లేదు." —అన్నీ సూటిగా బ్రిటిష్ ప్రభుత్వాన్నీ, పరోక్షంగా తక్కిన రాజ్యాల వారినీ మందలించారు

పొరుగుదేశం అంతరంగిక వ్యవహారాల్లో ఇండియా జోక్యం చేసుకుంటున్నదని యివాళ కేకలు వేస్తున్న దేశాలన్నీ చాలాసార్లు యితర దేశాల ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకున్నవే.- అలాంటి దేశాలు మనల్ని విమర్శించడం హాస్యాస్పదం;- వాటి వాగుడు మనం పట్టించుకోనక్కరలేదన్నారు ప్రధాని.

ఎటువంటి అవాంతరాలు వచ్చినాసరే, జాతీయ జీవనంలోని అన్ని రంగాలలోనూ యథావిధిగా, నిబ్బరంగా, కృషి జరగాలన్నారు;- సమస్తమూ సజావుగా కొనసాగుతుండాలి;- బాలబాలికలు స్కూళ్ళకూ, యువతీయువకులు కాలేజీలకూ మామూలుగా వెళ్ళి చదువుకోవాలి;- గనిలో, పనిలో, కార్ఖానాలో, ఆఫీసులో, పనులు యథాప్రకారం నడుస్తూండాలి;- అది చాలా ముఖ్యం;- జాతీయ జీవనం నిశ్చలంగా సాగిపోతుండాలి;- "ఎలాంటి ప్రమాదాలు వచ్చినా ఫరవాలేదు"- అన్నారు.

జాతిని ఉత్తేజపరచి, స్ఫూర్తినిచ్చే ధైర్య వచనాలవి;- ప్రజలు పాటిస్తారు;- అనుసరించడానికి సిద్ధంగా ఉన్నారు;- కాని రాజకీయ రంగంలో వ్యవహర్తల సంగతేమిటి:- సుమారు మూడు మాసాల నుండి మన రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పదవీ రాజకీయాల సంరంభం మినహా మరొకటి కానరావడంలేదు;- ప్రభుత్వ యంత్రాంగం తన అలవాటుప్రకారం అలా అలా "రొటీన్"గా తిరుగుతున్నదిగాని మార్గదర్శకత్వంలేదు;- దస్తరాలు అలాపడిఉన్నాయి:- అడ్-హాక్ కమిటీ, టికెట్లూ, నియోజకవర్గాలూ, ముఠా సంరంభాలూ, అవి ముఖ్యమై కూర్చున్నాయి:- మాన్యులకు తీరికలేదు;- ప్రపంచ రాజ్యాలను హెచ్చరిస్తున్న శ్రీమతి గాంధీగారు, రాష్ట్ర ప్రభుత్వాలను కూడా కొంచెం మేల్కొలిపితే బాగుంటుంది:- రాష్ట్రస్థాయిలో పార్టీ వ్యవహారాలను చక్కబరిచే సంపూర్ణాధికారాలను ముఖ్యమంత్రులకు అప్పగించి, చిల్లర విషయాలను త్వరలో సర్దుబాటు చేసుకోవాలని ఆదేశించాలి.- అవతల మొత్తం జాతిభద్రతకు ప్రమాదం ముంచుకొస్తున్న సమయంలో అల్ప ప్రలోభాల పెత్తందార్లు జనానికి మార్గదర్శకులు కాగలరా?

అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ జాబితా త్వరలో వెల్లడి

హైదరాబాద్ డిసెంబర్ 2 (యు ఎన్ ఐ)

ఆంధ్రప్రదేశ్ అధికారకాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ సభ్యుల జాబితాను రెండు మూడు రోజులలో ప్రకటించనున్నారు అని సంజీవయ్య ప్రకటించారు

ఢిల్లీలో పార్టీ అగ్రనాయకులతో సంప్రదించి నేటి ఉదయం ఇక్కడికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు పత్రికావేదికతో మాట్లాడుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సంప్రదించి శ్రీ సంజీవయ్య జాబితాను నికర పరుచుకొని తెలిపారు

సరిహద్దుల్లో పది మంది సైనికుల అపహరణ

పాక్‌బలాల చర్యపై లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబర్ 2 (యు ఎన్.ఐ)

గత ఆరు మాసాల కాలంలో భారత సరిహద్దు భద్రతాదళాలకు చెందిన పది మంది జవానును మన భూభాగం నుండి పాకిస్తాన్ సైనికులు ఎత్తుకుపోయినట్టు హోమ్‌శాఖ సహాయ మంత్రి శ్రీ రామ్ నివాస్ మిర్ధా ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ నిన్న లోక్‌సభలో చెప్పారు

అదనపు డి. ఎ. పై మంత్రి ప్రకటనకు బెసర్జీ విజ్ఞప్తి

న్యూఢి, డిసెంబర్ 2 (యు. ఎన్. ఐ.)

ఎనవవ్యయ నూచి 228పాయింట్లనీ దేరిన దృష్ట్యానే కేంద్రప్రభుత్వోద్యోగులకు గత సెప్టెంబరు నుండీ అదనపు కరువు భత్యం చెల్లించాలనే మూడవ పేకమిషన్ సిఫార్సులకు సంబంధించి అధికారిక మంత్రి ప్రకటన చేయాలని శ్రీ ఎస్ ఎమ్ బెనర్జీ నిన్న లోక్ సభలో కోరారు

ఆ హెచ్చింపు ప్రకారం రావలసిన గత మూడు నెలల బకాయిలను ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో జమకట్టాలని కమిషన్ సూచించడం వల్ల ఆయన వ్యతిరేకత ప్రకటించారు. ఆబకాయిలను రొక్కరూపంలోనే చెల్లించాలని శ్రీ బెనర్జీ కోరారు.

సాంకేతిక అర్హతలున్న పౌరికోసం మరి మూడు పారిశ్రామికవాడలు

ప్రభుత్వం సంకల్పించినట్టు విధానసభలో మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ డిసెంబర్ 2

సాంకేతిక అర్హతలు కలవారికోసం రాష్ట్రంలో మరి మూడు పారిశ్రామిక వాడలను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఉన్నట్టు పరిశ్రమల మంత్రి జె వెంకట్రావు నేడు విధానసభలో చెప్పారు

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికార్పొరేషన్ వారు నగరంలోని బాలానగర్ వద్ద అటువంటి పారిశ్రామికవాడ నొకదానిని ఏర్పాటు చేసారని శ్రీ డి. నరసింహారావు ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి చెప్పారు.

చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుకు వలసినసౌకర్యాలు కల్పించడమే కార్యక్రమ లక్ష్యమని ఆయన వివరించారు

ఆల్కహాల్ దుర్వినియోగం

పరిశ్రమలకు సరఫరాచేసే ఆల్కహాల్ దుర్వినియోగం కాకు దా నిరోధించడానికి ప్రభుత్వం తగుచర్యలు గైకొంటుందని విధానసభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వెంకట్రావు చెప్పారు అటువంటి అవకతవకలు పరిశీలనకు ఒక కమిటీని నియమించాలని ఈ విషయంలో తగు చర్యలు గైకొనవలసినదిగా ఎక్సయిజు కమిషనర్‌ను ఆదేశించామనీ శ్రీ డి వెంకటేశం ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి చెప్పారు

పలువరి పరిశ్రమలు ఆల్కహాల్‌ను దుర్వినియోగం చేస్తున్నాయనీ ఎన్నో భోగస్ కంపెనీలు వెలిసినాయని ఆల్కహాల్‌ను బాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారనీ అధికారపక్ష సభ్యులతోనవా పలువురు విశ్వాదు చేసారు

ఆల్కహాల్ ఉపయోగించే పరిశ్రమల విషయంలో ఏమైనా విశ్వాదులు ఉంటే ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

ఆల్కహాల్ దుర్వినియోగాన్ని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు గైకొనడం లేదని శ్రీయుతులు ఎ మాధవరావు (జ. సం) బి పాపిరెడ్డి (పి డి వి) జి వెంకటరెడ్డి (అ కాం) రజబలీ (ఇ-డి) విమర్శించారు.

మచిలీపట్టణంలో విద్యార్థులపై పోలీస్ లాఠీచార్జి

మచిలీపట్టణం, డిసెంబర్ 2 (పి టి ఐ)

నమ్మివేస్తున్న కళాశాల విద్యార్థులు నిన్న ఇక్కడ దౌర్జన్యచర్యలకు దిగడంతో వారిని చెదర గొట్టడానికి పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి చేశారు

నమ్మి చేస్తున్న విద్యార్థులు ఇతర కోర్కెలతో పాటు ఇంగ్లీషులో బోధనకు బదులుగా తెలుగులో సౌకర్యాలను కలిగించాలని కోరుతున్నారు

హిందూ కళాశాల నుండి బయలుదేరిన విద్యార్థుల ఒక బస్సు టెలిఫోన్ తీగెలను కొట్టారనీ టెలిఫోన్ స్తంభాలను పడగొట్టారనీ పోలీసులను రాళ్ళు రువ్వారని ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ముందు కావలా కానున్న ఒక పోలీస్ కానిస్టేబుల్‌కు గాయం అయినదని తెలుస్తున్నది

ఈ సందర్భంగా ముప్పది మంది విద్యార్థులను పోలీసులు తమ అదుపులోనికి తీసుకున్నారు

కొందరు వ్యక్తులకు పునర్జన్మ తత్వం

అలహాబాద్, డిసెంబరు 2 (పి.టి.ఐ)

కొంతమంది వ్యక్తుల విషయంలో "పునర్జన్మ" అవకాశాలుండవచ్చునని చెప్పటమేకాక "పునర్జన్మ" తత్వమని కూడాచెప్పవలసిఉంటుందని అమెరికన్ సైకియాట్రిక్ పేథిసియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఇయాన్ స్టీవెన్‌సన్ తెలియజేశారు

హత్యలు ఆత్మహత్యలు కార్యక్రమాలతో వ్యవహరిస్తున్న వ్యక్తుల అస్వాస్థ్యమతి సందర్భాలలో అయా వ్యక్తులు తమ ఆశయసాధనకై మరల జన్మించినట్టు తెలియవస్తున్న అనేక సంఘటనలగూర్చి డాక్టర్ స్టీవెన్‌సన్ వివరించారు

"పునర్జన్మ"ను సూచించే సంఘటనలపై శాస్త్రీయ అధ్యయనం" అనే అంశంపై నిన్న ఇక్కడ అంతర్జాతీయ విజ్ఞాన అధ్యయనసంస్థలో ప్రసంగిస్తూ డాక్టర్ స్టీవెన్‌సన్ వివరించారు

ఈ సంస్థ అంతర్జాతీయ శాస్త్రీయపరిశోధన సాగినున్నదని సంస్థ అధ్యక్షుడు శ్రీ బాబూ ప్రసాద్ చెప్పారు

కుజ ఉపరితలంపై సోవియట్ ప్రభుత్వ చిహ్నం

మాస్కో డిసెంబర్ 2 (రాయిటర్)

సోవియట్ యూనియన్ ప్రయోగించిన రోదసినౌక అంగారక గ్రహంపై సోవియట్ ప్రభుత్వ చిహ్నాన్ని ఉంచినట్టు "టాస్" వార్తా సంస్థ ప్రకటించింది

స్వయం చలితమైన "మార్స్-2" సోవియట్ వ్యోమనౌక అంగారక గ్రహాన్ని సమీపించినప్పుడు అందులో నుండి ఒక విభాగం విడిపోయి కుజ ఉపరితలంపై సోవియట్ ప్రభుత్వ చిహ్నాన్ని ఉంచినట్టు "టాస్" వివరించింది

"మార్స్-2" అంగారక గ్రహానికి దేదు 1971 నవంబరు 27న వచ్చినప్పుడు 1880 కిలో మీటర దూరంలోకి వచ్చినప్పుడు 2,100 కిలో మీటర దూరంలోనూ ఉంటుంది

"మార్స్-2" రోదసినౌకను మే నెలలో ప్రయోగించిన "మార్స్"-3 రోదసినౌక ఇంకా అంగారక గ్రహం చేరలేదు

ఇప్పుడు అంగారక గ్రహంకక్ష్యలో సోవియట్ "మార్స్-2" రోదసినౌక, అమెరికా ప్రయోగించిన "మెరినర్ 9" రోదసినౌక పరిభ్రమిస్తున్నాయి

'పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల వాయిదా న్యాయసమ్మతం కాదు'

మార్క్సిస్టు నాయకుడు జ్యోతిబాసు ప్రకటన

న్యూఢిలీ డిసెంబర్ 2(యు ఎన్ఐ.పి టి ఐ)

పశ్చిమ బెంగాల్‌లోఎన్నికలను వాయిదా వేయవచ్చునని ఎన్నికల కమిషన్ చేసిన ప్రకటన "రాజకీయ ఏకపక్షత"తో కూడుకున్నదని మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబాసు అన్నారు

గ్రామీణ విద్యుదీకరణ పథకాలద్వారా కరువు నివారణ

రాష్ట్రపతి వి. వి. గిరి సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 2 (యు ఎన్ ఐ, పి.టి.ఐ)

అభివృద్ధి చెందుతున్న దేశాలలో గ్రామీణ విద్యుదీకరణ పథకాలను పెద్ద ఎత్తున అమలు జరిపాలని రాష్ట్రపతి శ్రీ వి వి గిరి నేడు విజ్ఞప్తి చేసారు దీనివల్ల మాత్రమే రాబోవు కాలంలో కరువు సమస్యను నివారించగలమని శ్రీ గిరి అన్నారు

గ్రామీణ విద్యుదీకరణపై ఐక్యరాజ్యసమితి అండర్ సెక్రటరీ జనరల్ పారంలోత్సం దేవూ ఆయన పై విధంగా అన్నారు

వ్యవసాయ రంగంలో విప్లవకరమైన మార్పులకు గల ముఖ్యకారణాలలో గ్రామీణ విద్యుదీకరణ పథకం ఒకటని, నీటిపారుదల సౌకర్యాలను పెంచడానికి పారిశ్రామికాభివృద్ధికి అది ప్రధానంగా తోడ్పడుతున్నదని రాష్ట్రపతి అన్నారు

"నమూనాలుకి గ్రామీణ విద్యుదీకరణ పథకంవల్ల కలుగుతున్న ప్రయోజనం అమూల్యమైనది" అని ఆయన అన్నారు

10 రోజులపాటు జరిగే ఈ సమావేశానికి ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికాలకు చెందిన 29 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు

అభివృద్ధిచెందుతున్న అభివృద్ధిరహిత దేశాలవద్ద గల తేడాపట్ల శ్రీ గిరి ఆందోళన వెలిబుచ్చారు ప్రపంచంలో 25 శాతం కంటె తక్కువమంది ప్రజలు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో 90 శాతాన్ని వినియోగించుకుంటున్నారని ఆయన అన్నారు పీడ వర్షితి ఏటా తలసరిన 4400 కిలోవాట్ అవర్ల విద్యుచ్ఛక్తి వినియోగించుకుంటున్నారని, కాగా అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రజలకు తలసరిన ప్రతి ఏటా 170 కిలోవాట్ అవర్ల విద్యుచ్ఛక్తి మాత్రమే లభ్యమవుతున్నదని రాష్ట్రపతి అన్నారు

భారత దేశంలో తలసరిన కేవలం 90 కిలోవాట్ అవర్ల విద్యుచ్ఛక్తి మాత్రమే లభిస్తున్నదని ఆయన అన్నారు

అంతకుముందు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి డాక్టర్ కె ఎల్ రావు ప్రతినిధులకు స్వాగతంచెపుతూ కేంద్ర ప్రభుత్వం ఈ సదస్సుకు ఎంతో ప్రాముఖ్యత నిస్తుందని అన్నారు

ప్రధాని హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

పోతున్నదని వ్రాసింది. శరణార్థుల సమస్యపై పూర్వాపరాలు నిగ్రహపూర్వకంగా ప్రైవేటి పద్ధతిలో కలిగిన సానుభూతిని అమెరికోల్యారని కూడా అప్పటికి వ్రాసింది

తూర్పుబెంగాల్‌నుండి పాక్ సైన్యాలను ఉపసంహరించుకోవాలని యాహ్యాను కోరడం అన్యాయమని బ్రిటిష్ పత్రిక అభిప్రాయపడింది

ఇన్నాళ్ళు యాహ్యాను విమర్శిస్తూవచ్చిన గార్డియన్ ఎడిటర్ మారిన తర్వాత భారత వ్యతిరేక వైఖరిని ప్రారంభించింది

1965 భారత-పాక్ యుద్ధంలో మన దేశాన్ని దురాక్రమణదారుగా ప్రకటించి బ్రిటన్ ఘోరమైన తప్పిదం చేసింది ఇప్పుడైనా యథార్థపరిస్థితిని గ్రహించాలి. బ్రిటన్ నుండి మేం కోరుతున్నది వేరేలేదు వాస్తవాన్ని గ్రహిస్తేచాలు అని ఆమె అన్నారు.

సకల అనర్థాలకు మూల కారణం

సకల అనర్థాలకు మూల కారణమైన పాక్ సైన్యాలను బంగ్లాదేశ్ నుండి ఉపసంహరించుకొని బెంగాలీలను యథేచ్ఛగా బ్రతుకనివ్వాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు పాకిస్తాన్‌ను కోరారు.

సరిహద్దులనుండి ఇండియా తమ సేనలను ఉపసంహరించుకోవాలని నలహాలు చెప్పిన దేశాలన్నిటికీ గత్యంతరం సైన్యాలను తరలించడంద్వారా సరిహద్దులలో పరిస్థితి రెచ్చగొట్టినదెవరో తెలిసికూడా ఈదేశాలు పరిపరివిధాలున్నాయని ఆమె అన్నారు.

పాక్ సైన్యాలనికిరించి బంగ్లాదేశ్ సమితికి అలియజేస్తే కేవలం శరణార్థులకోసం మాత్రమే సైన్యాలక్కడ ఉన్నాయని పాకిస్తాన్ జనాలు చెప్పినతని ప్రధాని గుర్తుచేశారు

చవాన్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

గంగా చర్చించేపీలు ఉండదని ఆయన అన్నారు

సుబ్రహ్మణ్యం ప్రకటన

భారతదేశానికి అమెరికానుండి ఆయుధ సహాయం పెద్దమొత్తంలో ఏమీ లభించడం లేదని విదేశాంగశాఖామంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో అన్నారు.

భారతదేశానికి అమెరికానుండి ఆర్థిక, సైనికసహాయం నిలిచిపోయే ప్రమాదం దృష్ట్యా నాల్గవప్రణాళికను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం భావిస్తున్నదా అని డాక్టర్ మహావీర్ ప్రశ్నించారు.

"భారతదేశానికి సైనికసహాయం నిలిపివేయాలని అమెరికాప్రభుత్వం నిర్ణయం గైకొన్నట్టు నేటిఉదయం పత్రికలలో చూసాను అయితే దానివలితం ఎలాగుంటుందో నిజానికి నాకుతెలియదు అమెరికా నుండి మనకు పెద్దమొత్తంలో ఆయుధ సహాయం అందుతున్నదని నేను అనుకోవడంలేదు" అని శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానం చెప్పారు

అమెరికాగనుక మనకు ఆర్థికసహాయం నిలిపివేసేటట్లయితే భారతదేశం అలాటి పరిస్థితినెదుర్కొనేందుకు సిద్ధంగానేఉన్నదని ఆయన అన్నారు

అయితే అమెరికా భారతదేశానికి ఆర్థిక సహాయం నిలిపివేసేదశ ఇంకారాలేదని ఆయన అన్నారు

భారత దేశస్థులు పాకిస్తాన్‌లో అడుగు పెట్టకుండా నిషేధాజ్ఞలు

బొంబాయి, డిసెంబర్ 2 (పి టి ఐ)

భారతదేశస్థులు పాకిస్తాన్‌లోనికి ప్రవేశించకుండా పాక్ ప్రభుత్వం నిషేధాజ్ఞలు జారీచేసినట్టు జాతీయ విమానాశ్రయంలో అందిన సమాచారం తెలుపుతున్నది

కరాచీ దుబాయ్ వెళ్లే విమానాలను అనుమతిస్తామని ఉన్నప్పటికీ-పాకిస్తాన్‌లోనికి ప్రవేశించనీయరు అందుకోసారీ విమానాశ్రయంలో కిందకు దిగకుండా విమానంలోనే ఉండాల్సి ఉంటుందన్నారు

కరాచీమీదుగా మనదేశానికి వచ్చేలోపు కనీసం అరడజను విమానాలైనా వచ్చిపోతూ ఉంటాయి.

జైసోర్ త్వరలోనే ముక్తివాహిని స్వాధీనం అయ్యే అవకాశాలు

తూర్పు బెంగాల్‌లోని పెక్కు రంగాలలో భీకర పోరాటం

న్యూఢిలీ డిసెంబర్ 2 (పి టి ఐ)

ఢాకా పరిసరాలలోని ప్రాంతాలలో అగ్నిజ్వాలలు చెలరేగుతున్నాయని బుర్జి గంగాలో కాలాలు తెలియాడుతున్నాయని ఢాకానుండి సి. బి. ఎస్ విలేకరి నిన్న ఇక్కడి తెలియజేశారు.

ఆ విలేకరి తన నివేదికలో అనుసరించి తూర్పుబెంగాల్‌లోని పాకిస్తాన్ దళాలు సేనాని జనరల్ నైజీ ఢాకా పరిసరాలలో 2 వేలమంది ముక్తివాహిని గెరిలాలు ఉన్నారని తమ సైనిక దళాలు వారిని ఏరివేస్తున్నాయని తెలిపారట.

ఢాకా శివారులోకల ఇండ్లను పాక్ సైనికులు ధ్వంసం చేస్తున్నారని, ఆ ఇండ్లు ముక్తివాహిని గెరిల్లాలకు ఆటకట్టుగా ఉపయోగపడుతున్నాయని ఆ విలేకరినుండే ఢాకా నగరంపై ముక్తివాహిని దళాలు దాడి చేస్తున్నాయని లండన్‌లో వార్తలు అందాయి

తూర్పు బెంగాల్‌లోని పెక్కు విభాగాలలో తీవ్ర పోరాటం కొనసాగుతున్నదని తమ సైన్యాలు శత్రువుల పురోగమనాన్ని అడ్డుకొంటు తున్నాయని పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది

పాకిస్తాన్ సైనిక స్థావరాలపై ముక్తివాహిని తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయని జెస్సోర్ పూర్తిలోకి వెళ్ళాయని ఆ పట్టణం పతనం విషయంలో సైనా తర్కమని ఢిల్లీకి సమాచారం చేరింది

శ్రీ రాజభూషణ

మద్రాసుకు దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్

హైదరాబాద్ డిసెంబర్ 2 (పి.టి.ఐ.)

దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయం బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ మద్రాసు గెలుచుకొన్నది

89-72స్కోరుతో కేరళను ఓడించి మద్రాస్ జట్టు ఛాంపియన్‌షిప్ హస్తగతం చేసుకున్నది

ఈ పోటీ అనంతరం విజేతలకు వైద్య ఆరోగ్యశాఖ డైరక్టర్ శ్రీ రంజీత్ పాయీ బహుమతి ప్రదానం చేసారు ఈ సమావేశానికి రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ బొక్కారావు అధ్యక్షత వహించారు.

* * *

నెహ్రూ ట్రాఫీ హాకీపోటీలో బ్రిటన్ ఫైనల్స్‌కు చేరిక

న్యూఢిలి డిసెంబరు 2 (యు.ఎన్.ఐ)

ఇక్కడ జరుగుతున్న జవహర్‌లాల్ నెహ్రూ స్మారక హాకీపోటీలలో అందరికంటె చెందిన కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్ జట్టును 2-1 స్కోరుతో ఓడించి బ్రిటన్ ఫైనల్స్ చేరుకున్నది

ఇండియన్ ఎయిర్‌లైన్స్ బొంబాయికి చెందిన పశ్చిమ రైల్వేస్ జట్టుకు మధ్య రేపు జరిగే సెమీఫైనల్స్‌లో గెలుపొందిన జట్టు బ్రిటన్‌తో ఫైనల్స్ ఆడుతుంది.

* * *

హాకీ సెమీఫైనల్స్‌కు కలానిగూడ హైస్కూల్ చేరిక

సికింద్రాబాద్, డిసెంబర్ 2

ఇక్కడి పోలీసు స్టేడియంలో జరుగుతున్న అంతర్ పాఠశాలల సీనియర్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలలో సెంట్ మేరీస్ ఉన్నత పాఠశాల

MICO-6582

-మీకు మైకోసేవ అవసరము ఇప్పుడు

పొగ సరిగా మండని ఇంధనము అత్యధికంగా డీజెల్ ఆయిల్ ఖర్చు అవుతుందని గుర్తు. అంటే మీ ఫ్యూయల్ ఇంజక్షన్ సరంజామాను వెంటనే గమనించాలి. ఓవర్‌హాలింగ్ కూడాను. దగ్గరి మైకో సర్వీసు కేంద్రంలో వేయించుకోండి. అతడు తన పనికి మైకో వారి శిక్షణను పొందినవాడు. ఎలిమెంటులు, నాజిల్‌లు, డెలివరీ వాల్వులు మరియు పిల్టర్ ఇన్‌సర్టులు మొదలైన అన్ని రైన విడిభాగాలను అమ్ముతాడు.

మీ డీజెల్ ఇంజక్షన్ సరంజాము క్రమ సంరక్షణను అతడికి అప్పచెప్పండి, ఇంధనములో కావలసినంత పొదుపు పూర్తి శక్తవంతమైన పనితనము ఎప్పుడూ లభిస్తుంది.

మైకో ఉద్యోగితో మీకు భద్రత

మోటార్ ఇండస్ట్రీస్ కో. లిమిటెడ్
బెంగళూరు

MICO

LICENCE BOSCH

అంగీకరింపబడిన డీలరు

ప్యారమౌంట్ ఏజన్సీస్ ప్రైవేట్ లి.
141 రాష్ట్రపతి రోడ్
దుర్గాభవన్
సికింద్రాబాద్ 3

భారత సోవియట్ మైత్రీ ఒప్పందపై ప్రధానికి జనగామలో ఏర్పాటయిన సభలో విధాన పరిషత్ అధ్యక్షులు శ్రీ పి.తరల రంగారెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం. విధాన సభలో రిపబ్లికన్ గ్రూప్ నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రాంచర్ల కృష్ణమూర్తి శ్రీ రామచంద్రారెడ్డి గార్లను కూడా ఈ ఫొటోలో చూడవచ్చు.

తూర్పుజర్మనీ ట్రాక్టర్ల కొనుగోలుపై సి.బి.ఐ దర్యాప్తునకు ఉత్తర్వు

రాజ్యసభలో మంత్రి షిండే వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్, 2 (పిటిఐ)

తూర్పు జర్మనీనుండి ట్రాక్టరు కొనుగోలు విషయంలో సిబిఐ దర్యాప్తునకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నిన్న రాజ్యసభలో చెప్పారు

ఈ ట్రాక్టర్లలో లోపాలున్నట్లు తరువాత తెలిసింది. తూర్పు జర్మనీనుండి దిగుమతి చేసుకున్న 1900 ట్రాక్టర్ల గురించి "తీవ్రమైన విచారణలు" వచ్చినట్లు శ్రీ షిండే శ్రీమతి విమల పంజాబ్ డోముఖ్ శ్రీయుతులు వి. ఎస్. గాడిల్, వి. బి. రాజుల ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ తెలియజేశారు

"తదుపరి దిగుమతులను నిలిపివేసామని" ఈ విషయంలో తూర్పు జర్మనీతో ఒక వృత్తపై సంతకాలుచేసి 600 ట్రాక్టర్లను తిప్పి పంపామని మిగతా వాటిని తిప్పివంపే యత్నాలు సాగుతున్నాయని మంత్రి చెప్పారు

లోపాలుగల ట్రాక్టరుకొన్న రైతులకు నష్ట పరిహారంచెల్లించే విషయం పరిశీలించి ట్రాక్టరుకు చెలించిన మొత్తంలో 8 శాతం మినహాయించుకుని మిగతా దాన్ని వాపసు ఇవ్వాలని ఒక సూత్రాన్ని తయారు చేసినట్లు అయన తెలిపారు

అయితే రైతుల విజ్ఞప్తులవల్ల ఈ విషయంలో మరో కమిటీని నియమించారని, తూర్పుజర్మనీ అధికారులు భారత ప్రభుత్వ అధికారుల, రాష్ట్రాలలో వ్యవసాయ పరిశ్రమల అధికారులమధ్య పరస్పరఅంగీకారంతో కొత్త నష్టపరిహార సూత్రాన్ని రూపొందించారని అయన వివరించారు.

బీహార్ సంతాలులపై భూస్వాముల దాడి కేసు: 12 మంది అరెస్టు

పోలీసు అధికారి బి.డి.వో సస్పెన్షన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 2
(యు.ఎన్.ఐ, పిటిఐ)

బీహార్‌లోని పూర్ణియా జిల్లా రూపాస్ పుర్ గ్రామంలో ఇటీవల 14 మంది సంతాలులను భూస్వాములు హత్యచేసిన సంఘటనను పునస్సమీక్షించుకొని విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారనే కారణంపై ఆ ప్రాంత పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్‌ను, బి.డి.వోను సస్పెండ్ చేసినట్లు హోమశాఖ సహాయమంత్రి కె.సి. పంత్ నిన్న రాజ్యసభలో చెప్పారు

ఆ సంఘటనను పునస్సమీక్షించుకొని ఇప్పటికి 12 మందిని అరెస్టు చేశారని రాష్ట్ర పభుత్వం దర్యాప్తు జరిపిస్తున్నదనీ అయన చెప్పారు

శ్రీ నిరంజన్ వర్మ ప్రశ్నలకు సావధాన సిద్ధాన్త ప్రతిపాదనకు సోషలిస్టు సభ్యులతో మాట్లాడుతూ అయన పై విధంగా చెప్పారు.

అటువంటి సంఘటనలపై రక్షణ ఇవ్వడం ఒక సమస్యగా కేంద్రం ఒక శాసనం చేయాలని శ్రీ ఎస్. ఎం. గోరే సూచించారు ప్రభుత్వం విచారణ జరిపి పరిస్థితి చక్కదిద్దుతుందనీ, భూస్వాములు అటువంటి చర్యలకు తలపడుతున్నారని అయన అన్నారు

ఈ విషయంలో రాష్ట్రపతిని రూపొందించడానికి ముఖ్యమంత్రులతో కేంద్రం సంప్రదించాలని అక్షర్ లాల్ సూచించారు.

శ్రీ గోరే సూచన పరిశీలించగలనని శ్రీ కె.సి. పంత్ అన్నారు.

ఆదాడికి గురయిన వారికుటుంబాలకు మూడువేల రూపాయలు తక్షణ సహాయం కింద అందజేసినట్లు అయన తెలిపారు

ఆ సంఘటనపై దర్యాప్తుజరిపేవిధంగా పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలనే చర్చకూడా నడిచినట్లు అయన సరాకరించారు.

పార్టీ టిక్కెట్లకై యువ కాంగ్రెస్ శాసన సభ్యుల ఫోరం అభ్యర్థన

హైదరాబాద్ డిసెంబర్ 2 (పిటిఐ)

త్వరలో జరుగనున్న జనరల్ ఎన్నికలలో తమ నమ్మకస్తులందరికీ పార్టీ టిక్కెట్లు ఇవ్వాలని రాష్ట్ర యువ కాంగ్రెస్ శాసన సభ్యుల ఫోరం అభ్యర్థించింది.

కొద్ది మాసాల క్రితం ఏర్పాటయిన ఈ ఫోరంలో 40 సంవత్సరాల వయస్సుగల కాంగ్రెస్ శాసనసభ్యులకు సభ్యత్వం ఉంది.

ప్రదేశ్ ఎన్నికల నమ్మకస్తులతో తమ వారికి ప్రాతినిధ్యం కల్పించాలని ఫోరం కోరినది.

చేవెళ్ల తాలూకాలో పాఠశాల భవనాల నిర్మాణానికై నిధులు

చేవెళ్ల డిసెంబర్ 2

హైదరాబాద్ జిల్లా చేవెళ్ల పంచాయతీ సమితికి చెందిన ఆర్థిక స్థాయీసంఘ సమావేశం గత సోమవారంనాడు శ్రీ ప్రతాప రెడ్డి అధ్యక్షతన జరిగింది

సవరణచేసిన 1971-72 సంవత్సరపు బడ్జెటు, 1972-73 సంవత్సరపు బడ్జెటు అంచనాలను బి.డి.వో శ్రీ హెచ్. ఎల్. శేఖర్ సమర్పించారు. బడ్జెటులోని పద్దులపై సభ్యులు చర్చించారు

చేవెళ్ల తాలూకాలోని వివిధ గ్రామాలలో 15 పాఠశాల భవనాలు, ఒక కమ్యూనిటీ హాలు నిర్మించడానికై 1 02 528 రూపాయలు మంజూరు చేసారు

కొన్ని పరికరాలపై డాలర్ విలువ తగ్గింపునకు అమెరికా సంసిద్ధత

రోమ్ సమావేశంలో పాల్గొన్న వర్గాల వెల్లడి

రోమ్, డిసెంబర్ 2 (రాయిటర్, ఎపి)

వివిధ కరెన్సీల మారక విలువల మార్పు కార్యక్రమంలో భాగంగా ఐదు శాతం కంటే ఎక్కువ మేరకే డాలర్ విలువను తగ్గించుకోవడానికి అమెరికా సంసిద్ధత ప్రకటించినట్లు పశ్చిమ జర్మనీ ఆర్థిక మంత్రి కార్లస్‌షిల్లర్ నూతన పాయింగా చెప్పారు

ఇక్కడ జరిగిన పది సంవన్న దేశాల సమావేశంలో ఒక దేశం తన కరెన్సీ విలువ తగ్గింపునకు సంసిద్ధత ప్రకటించినదని అయన చెప్పారు ఏదేశం అ విధంగా సంసిద్ధత ప్రకటించగదో అయన స్పష్టంగా చెప్పనప్పటికి అమెరికాను దృష్టిలో పెట్టుకొనే అయన ఆ మాట చెప్పినట్లు పశ్చిమ జర్మనీ అధికారులు తెలిపారు.

ఎంతమేర ఆ తగ్గింపు ఉండవచ్చని అడిగిన ప్రశ్నకు షిల్లర్ సమాధానం ఇవ్వనిరాకరించారు.

అయితే లోగడ ఆశించిన దానికంటే అధికమని అయన చెప్పారు.

ఇతర దేశాలు తమ కరెన్సీల మారక విలువను లోగడ ఆశించిన దానికంటే అధికంగా పెంచుకోవాలని అమెరికా వరకు విధించినట్లు సమావేశవర్గాలవారు చెప్పారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం ఇంత తీవ్రమైన సంక్షోభం ఎన్నడూ అంతర్జాతీయ ద్రవ్యరంగంలో ఏర్పడ లేదు.

ఆ సంక్షోభ పరిష్కార కృషిలో లోపు సమావేశం వల్ల కొంత అభివృద్ధికనిపించిందనీ, అయితే డాలర్ విలువ తగ్గింపు విషయంపై ఇంకా "సూ తాల"రూపంలోనే చర్చ జరుగుతున్నదనీ, మళ్ళీ ఈనెల 17-18 తేదీలలో బ్రసెల్స్‌లో సమావేశము జరుగనున్నదనీ సమావేశవర్గాలవారు తెలిపారు

బంగారు వర్తకుల సంతాప సభ

సికింద్రాబాద్, డిసెంబర్ 2

కార్యవర్గసభ్యుడు విలువుదునూదనరావు ఆకస్మిక మరణం పట్ల సికింద్రాబాదు బంగారు, వెండివర్తకుల సంఘం నిన్న సంతాపం వ్యక్తం చేసినది

సంఘ ఉపాధ్యక్షుడు శ్రీదుర్గాప్రసాద్ గిరి అధ్యక్షతన నేడిక్కడ ఏర్పాటయిన సమావేశంలో మధుసూదనరావు ఆత్మశాంతికై సభ్యులు మూడు నిమిషాలమౌనం పాటించారు.



మాటమాటకి ఖర్చుతోగూడిన బల్బు మార్పిడిని మానివెయ్యండి. ఈ ఫిలిప్స్ స్ట్రిప్‌లైటును ఏర్పాటు చేసుకోండి.

ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు అమర్చటానికి తయారుగా దొరుకుతుంది-లాంపు, లాంపు హోల్డరు, స్టార్టరు, స్టార్టర్ హోల్డరు మరియు బాలస్ట్‌తో సహా అది కనెక్టరుతో ముందుగా వైరు చెయ్యబడి ఉంటుంది. మీరు చెయ్యవలసిందల్లా స్ట్రిప్‌యొక్క రెండు కొనలను స్క్రూతో గోడకు బిగించటం లేక భిట్టంగును సీలింగు నుంచి వ్రేలాడదీయటం. మెయిన్సును కనెక్టరుకు కలుపండి. ఇప్పుడు లాంపు వెలిగించటానికి సిద్ధంగా వున్నది.

ఒకసారి మీరు ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు ఏర్పాటు చేసుకున్న తరువాత దానిని తిరిగి మార్చవలసిన అగత్యం వుండదు. లాంపు 5,000 వెలుగుకు సంబంధం పైగా పనిచేస్తుంది. ఫిలిప్స్ స్ట్రిప్‌లైటులో ఫిలిప్స్ TL 40 వాట్ ప్లోరసెంట్ లాంపు అమర్చబడి ఉంటుంది. అది మామూలు 40 వాట్ బల్బుల కంటె 5 రెట్లు ఎక్కువ కాంతి నిస్తుంది. అందుచేత అది ఎక్కువ ప్రదేశానికి వెలుగునిస్తూ తక్కువ విద్యుచ్ఛక్తిని వాడుతుంది.

ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు యొక్క ప్రతి భాగము అది ఎక్కువ రోజులు పనిచెయ్యటానికి, మీరు పెట్టిన ఖర్చుకు ఎక్కువ వెలుతురు నివ్వటానికి సహాయపడుతుంది. ఉదాహరణకు, బాలస్ట్. లాంపునుండి వూర్తి వాడేతనిని గ్రహించి మీకు అత్యధికమైన వెలుతురు లభించేటట్లు చెయ్యటానికి అనువుగా రూపొందించబడినది. లాంపు హోల్డరు మరియు స్టార్టరు హోల్డరు పరిపూర్ణమైన కాంటాక్టును ఏర్పాటు చెయ్యగలవు. అందువల్ల మీ ట్యూబు ప్రతిసారి ఇబ్బంది లేకుండా వెలుగుతుంది. ట్యూబును త్రిప్పటం గాని కదిలించటం గాని అవసరంలేదు.

ఫిలిప్స్

PHILIPS

ఇంకా మంచి లాభం అవసరమైతే దానిని ఫిలిప్స్ తయారుచేస్తుంది.

PHL/2391

హనీడ్యూ ప్రత్యేక కమ్మదనం ప్రతిమనసుకూ నిండుదనం

యీనాడు ఎంతో మంది హనీడ్యూ కమ్మదనాన్ని ఆస్వాదిస్తున్నారు. ఏర్చికూర్చిన మేలురకం పొగాకును విశిష్టంగా మేళవించి పరిపక్వం చేయడంవల్ల, మీకు సంతృప్తి నిచ్చే కమ్మని రుచి లభిస్తోంది.

ఈ ధరలో హనీడ్యూ అత్యధికంగా అమ్ముడవడంలో ఆశ్చర్యం ఏముంది?



గరిష్ఠ ధర
48 పైసలు 10
5 పైసలు 1
స్థానిక పన్నులు అదనం)

HDC-2711 TEL

ITC



నవజీవనం, నవోల్లాసాన్ని పొందుటకు డాక్టర్ ఎమ్. ఐ. చౌదరి (గవర్నమెంట్ రిజిస్టర్డ్) తో సంప్రదించండి.
సంప్రదింపు సమయాలు: ఉ 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు

రాయల్ డిస్పెన్సరీ

నవరంగ్‌బాగ్‌ను ఎదుట, జూపిటర్‌గార్డ్, హైదరాబాద్

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్స్ న్యూఢిల్లీ

డి జి ఎస్. అండ్ డి. కంట్రాక్టర్లందరకు గమనిక:

డి జి,ఎస్ అండ్ డి పేర తయారుచేసి పంపేబిల్లులు 1899 ఇండియన్ స్టాంపు చట్టం ప్రకారం సవరణ రసీదులపైన అదనపు డ్యూటీ విధింపు

కేంద్ర ప్రభుత్వ అసాధారణ గెజిట్‌లో 22-10-71 తేదీన ప్రచురించిన స్టాంపు అండ్ ఎక్సైజ్ డ్యూటీల (సవరణ) 1971 ఆర్డినెన్సు (నం. 16 ఆఫ్ 1971) నిబంధనలలో ఇండియన్ స్టాంపు 1899 చట్టం ప్రకారం డ్యూటీలో లార్జి చేయబడు నట్టి ప్రతి ఇన్‌స్ట్రుమెంట్‌పైన 15-11-71 తేదీ నుండి అమలు జరుపుదూ భారత ప్రభుత్వం వారు 10 పైసల అదనపు పన్ను విధిస్తున్నారని అన్వయించుకోగ కంపెనీలకు ఇందుమూలమున తెల్పరపైనది ఆ ప్రకారం కంట్రాక్టర్లు బిల్లులపైన సరిగ్గ పైకం స్టాంపు మరియు సరియైన వివరము అనగా మామూలుగా 10 పైసల రెవిన్యూ స్టాంపు మరియు అదనంగా "శరణార్థుల సహాయం" అనే రూపు కలిగియున్న 10 పైసల స్టాంపు అంటించబడును

ఈ విషయంలో బిల్లులు తిరిగి పంపకుండుటకుగాను యీ పద్ధతిని తప్పక అమలు జరుపవలెను.

DAVP-71/402

అణుశక్తి విభాగం

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్

ప్రకటన నెం: ఎన్ఎఫ్‌సి/16/71

